
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 191 | సోమవారం 16 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

కోస్తాంధ్ర తీరానికి భారీ వర్ష సూచన



20న తీరాన్ని తాకనున్న తీవ్ర తుఫాను

ముందస్తు జాగ్రత్తలపై సీఎం చంద్రబాబు ఆదేశాలు

(అంకుశం, అమరావతి, నవంబరు 16):

ఈ నెల 20 తేదీన కోస్తాంధ్రను తాకనున్న తుఫానుపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర వాయుగుండం మరింత బలపడి ఇవాళ సాయంత్రానికి తుఫానుగా మారే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో తీవ్ర వాయుగుండం ప్రస్తుత పరిస్థితిపై సీఎం సమీక్ష నిర్వహించారు. దీని పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. కేంద్ర బందం చేసిన సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాను ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని అధికారులు తెలిపారు. ఆర్నబ్ తరహాలోనే ఈ తుఫాను ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రానున్న తుఫాను కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లా సహా వివిధ ప్రాంతాలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుగానే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బందాలను పంపటంతో పాటు విద్యుత్ సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. అలాగే భారీ వర్షాల వల్ల వస్తున్న వరద ప్రవాహాలను రిజర్వాయర్లకు మళ్లించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

తిరుమలలో వైభవంగా పుష్పాలు ఊరేగింపు



అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 16

తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తీక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు సోమవారం తిరుమలలో ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ సాధికారిక మండలి చైర్మన్ మరియు టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ సాధికారిక మండలి చైర్మన్ మరియు ఈవో ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏవైనా తెలియక దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కళ్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుండి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నదన్నారు. శ్రీవారి పుష్పయాగానికి ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో సోమవారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

పంచాయతీ ఎన్నికల

రెండో దశకు నోటిఫికేషన్ జారీ

ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ

29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి



(అంకుశం, అమరావతి, నవంబర్ 16):

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రెండో దశ నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారని ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ - మిగతా2లో

కిలో సన్నబియ్యం రూ.100!

- ధరలు ఫిక్స్ చేసినా తగ్గని రేట్లు.. సామాన్యుడికి అందని సర్కారు నియంత్రణ
- ఎల్‌నినో పేరుతో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు
- మిల్లర్లు, వ్యాపారుల మధ్య ధరల వ్యత్యాసం.. నాణ్యతపై వినియోగదారుల ఆందోళన



హైదరాబాద్

సామాన్యుడి వంటింట్లో బియ్యం ధరలు మంట పుట్టిస్తున్నాయి. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న తరుణంలో సన్నబి య్యం ధరలు కూడా చుక్కలనంటుతున్నాయి. కిలో సన్నబి య్యం రూ.85 నుంచి రూ.100 వరకు పలుకుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది. ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి వివిధ రకాల బియ్యానికి గరిష్ఠ చిల్లర ధరలను (ఎంఆర్పీ) నిర్ణయించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించిన ఫలితాలు కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేశానికి రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన తెలంగాణలో బియ్యం ధరల పెరుగుదల చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది 92.17 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, ఈసారి ఎల్‌నినో - మిగతా3లో



జర్నలిస్టుల ప్రయోజనాల కోసం ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

(అంకుశం, అమరావతి, నవంబరు 16):

జర్నలిస్టుల స్థితి గతులు, వారికి అందాల్సిన ప్రయోజనాలు, వంటి అంశాలతో పాటు వారి రక్షణ కు తీసుకోవాల్సిన చర్యల పై తగు సూచనలు చేసేందుకు 'ప్రెస్ కమిషన్' ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. 'జాతీయ పత్రికా దినోత్సవం' సందర్భంగా విజయవాడ లోని ప్రెస్ క్లబ్ లో ఎన్.టి.ఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్, ప్రెస్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. మొట్ట మొదటి ప్రెస్ కమీషన్ సిఫార్సుల్లో భాగంగా 'ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' ఏర్పడిన రోజును ప్రతీ ఏటా 'జాతీయ పత్రికా దినోత్సవం' నిర్వహించుకుంటున్న సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దేశంలో ఇటీవల్ పెరిగిన ఆందోళన నేపాధ్యంలో పాత్రికేయుల రక్షణ పట్ల తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇటీవలి దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనల నేపాధ్యం లో ప్రెస్ కౌన్సిల్ చేసిన కొన్ని సూచనలు వివాదాస్పదంగా వున్నాయని చైర్మన్ పేర్కొన్నారు. ఆందోళన స్వరూప స్వభావాలను కవర్ చేసే పాత్రికేయులు లాఠీ చార్జి వంటి సమయాల్లో సంఘటనా స్థలానికి దూరంగా ఉండాలన్న సూచన ఆమోదయోగ్యం గా లేదన్నారు. ఎన్.టి.ఆర్ ట్రస్ట్ అడ్మినిస్ట్రేటర్ - మిగతా2లో

వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి 40 కుటుంబాలు చేరిక....

అంకుశం న్యూస్, శింగనమల, నవంబర్:16 కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది. నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధికి చెందిన వైఎస్సార్సీపీకి చెందిన 40 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారూ. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారు. గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోంది అనడానికి ఇదే నిదర్శనం. పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయి. అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ మరింత బలోపేతం కావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా మాటిస్తున్నాను. టీడీపీలో చేరిన ముఖ్య నాయకులు: వెంకటనారాయణరెడ్డి, దేవనాథ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, శివశంకర్ రెడ్డి, మల్లేశ్వరమ్మ, స్నేహలత రెడ్డి తదితరులు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు, నార్పల మండల కన్వీనర్ కుళ్లాయప్ప, సింగిల్ విండో



ప్రెసిడెంట్ ఉమామహేశ్వర నాయుడు, టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, సాంబశివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని సింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ వ్యక్తం చేశారు.

ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో ఎస్వీఐటీ విద్యార్థుల ప్రతిభ

?రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 15 మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్వీఐటీ) ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించారు. రాప్తాడు ఎలక్టోరల్ రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వి. వెంకటనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ పి. సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో డిప్లొమా విద్యార్థిని టి. లక్ష్మి క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకోగా, బీటెక్ విద్యార్థిని ఎం. యశ్వంతి వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాధించారు. విజేతలను కళాశాల కరస్పాండెంట్ వి.బి.ఆర్. శర్మ, చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి, ఎం.డి. వెన్నపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటేశ్వర రెడ్డి తదితరులు అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జి. శ్రావణి, ఏ.ఓ. డాక్టర్ ఎ. చంద్రబాబు, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి షేక్షావలి, డిప్లొమా ప్రిన్సిపాల్ ఎన్. ఫణిరాజా రావు తదితరులు పాల్గొన్నారు.మూర్తి హోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన నిర్వహించారు. అనంతరం మహాశాంతి అభిషేకం, శ్రీ దక్షిణామూర్తి కలశాభిషేకం వైభవంగా చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ కాలభైరవస్వామివారి కలశస్థాపన, విశేష దీపారాధన నిర్వహించారు. నవంబరు 17న శ్రీ కాలభైరవస్వామివారి హోమం మంగళవారం శ్రీ కాలభైరవస్వామివారి హోమం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500 చెల్లించి ఒకరోజు హోమంలో



పాల్గొనవచ్చు. పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో కుమారి దేవి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికలు ముగిసేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు..

– : ఈ నేపథ్యంలో ప్రజలు ఆన్ లైన్ లో ఫిర్యాదు చేయవచ్చు..

– : వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం

– : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 16 :– స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు చేయడం జరగగా, పిజిఆర్ఎస్ రద్దు అయిన కారణంగా ప్రజలు ఆన్ లైన్ లో ఫిర్యాదు చేయవచ్చని, మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదుచేసుకోవచ్చన్నారు.అలాగే 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి – ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ.ఆర్ కోడ్ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు.– క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ స్క్రీజూం: కు చేరుతుందని అన్నారు. – ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100



కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుల పరిష్కారంపై తమ అభిప్రాయాలను పూర్తిగా పౌరుల స్వచ్ఛంద నిర్ణయం అని అన్నారు.

వైసీపీ నేతల అవినీతిపై వెబ్ సిరీస్ తీస్తే అంతం ఉండదు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు, దోపిడీలపై వెబ్ సిరీస్ తీస్తే దానికి అంతం ఉండదని, అది ఒక అంతులేని కథలా సాగుతుందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నాటి పాలనలో జరిగిన అక్రమాలే ఆ పార్టీకి రాజకీయంగా సమాధి కట్టబోతున్నాయని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జగన్ తో పాటు ఆయన చుట్టూ ఉన్న వారి అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. నాడు తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని సూట్కేస్ కంపెనీల ద్వారా వ్యవస్థలను ప్రభావితం చేసినట్లే, గత ఐదేళ్లలో తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా జగన్ భారీ అవినీతి సామ్రాజ్యాన్ని నడిపించారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. గతంలో పలువురు ఐఏఎస్ అధికారులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలను అవినీతి ఊబిలోకి దింపిన చరిత్ర ఆయనదని విమర్శించారు. మాజీ సీఎం కార్యాలయంలో నెలకు కేవలం రూ. 2 లక్షల జీతం తీసుకునే ఉద్యోగుల భార్యలు, కుటుంబ సభ్యులు, అనుయాయుల పేర్ల మీద వందల కోట్ల రూపాయల ఆస్తులు,



కంపెనీలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఒక సాధారణ టిఫిన్ బండి నడుపుకునే వ్యక్తికి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలు గమనించాలని సూచించారు. కింది స్థాయి పీఏలే వేల కోట్లు దోచుకుంటే, వీటన్నింటికీ యజమానిగా ఉన్న జగన్ ఇంకెన్ని లక్షల కోట్లు దోచుకున్నారో సమాజం ఆలోచించాలన్నారు.

గత ఐదేళ్లలో మద్యం కుంభకోణం, ఇసుక, మైనింగ్, పేదల భూముల ఆక్రమణల ద్వారా దోచుకున్న సొమ్మును విదేశాల్లోని వ్యాపారాల్లో పెట్టుబడులుగా పెట్టారని మంత్రి వివరించారు. రాష్ట్రంలో కొల్లగొట్టిన ప్రజాధనాన్ని దక్షిణాఫ్రికాలోని మద్యం, మైనింగ్ వ్యాపారాల్లోకి మళ్లించారని, అలాగే ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మలేషియా వంటి దేశాలకు తరలించారని ఆరోపించారు. ఆ నిధులను తిరిగి దేశంలోకి తెచ్చుకోవడానికి దొంగ సాఫ్ట్వేర్ కంపెనీలు, సూట్కేస్ కంపెనీలను సృష్టించారని, కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నిధులు తెచ్చి షోరూమ్లు, భూములు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. ఈ అక్రమ కార్యకలాపాలపై విదేశీ ప్రభుత్వాలు కూడా దాడులు నిర్వహించాయని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 'జే బ్రాండ్స్' నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్లు వచ్చి అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, దాదాపు 30 వేల మందికి పైగా మహిళలు చిన్న వయసులోనే వితంతువులుగా మారారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తిలో వాటా అడిగినందుకు సొంత తల్లిని, చెల్లిని బయటకు పంపిన చరిత్ర వారిదని విమర్శించారు.

ఐదేళ్ల పాటు సాగించిన దోపిడీ, దాడులను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయంతోనే ప్రస్తుత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాధనాన్ని దోచుకున్న అసలు శక్తులు అతి త్వరలోనే పూర్తిస్థాయిలో బయటకు వస్తాయని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

జర్నలిస్టుల ప్రయోజనాల కోసం ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

దండమూడి హర్షిత మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ క్యాంపు కు సహాయ సహకారాలు అందించిన ప్రెస్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించినవిజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్ మాట్లాడుతూ, స్వచ్ఛందంగా రక్త దానం చేసేందుకు ముందుకొచ్చిన పాత్రికేయులు సమాజ సేవకు తాము ముందుంటామని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యు.డబు?య.జె. విజయవాడ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వర రావు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణా రెడ్డి, శివ రామ కృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఏపీ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ భాస్కర్, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల రెండో దశకు నోటిఫికేషన్ జారీ

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. 21న ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, 22న సాయంత్రం 5 గంటల వరకు తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్లకు అవకాశం. 23న అప్పీళ్ల పరిష్కారం, 24న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి

కపిలేశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీ దక్షిణామూర్తి హోమం

వేదమంత్రోచ్ఛారణల నడుమ పూర్ణాహుతి, విశేష కలశాభిషేకం



అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 16 తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ దక్షిణామూర్తి హోమం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యాగశాలలో విశేష పూజలు, దక్షిణామూర్తి హోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన నిర్వహించారు. అనంతరం మహాశాంతి అభిషేకం, శ్రీ దక్షిణామూర్తి కలశాభిషేకం వైభవంగా చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ కాలభైరవస్వామివారి కలశస్థాపన, విశేష దీపారాధన నిర్వహించారు. నవంబరు 17న శ్రీ కాలభైరవస్వామివారి హోమం మంగళవారం శ్రీ కాలభైరవస్వామివారి హోమం నిర్వహించనున్నారు. గృహస్తులు రూ.500 చెల్లించి ఒకరోజు హోమంలో పాల్గొనవచ్చు. పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికెతో పాటు అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో కుమారి దేవి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిగిచెర్లలో రైతు సంఘం జెండా ఆవిష్కరణ

ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలకు సంఘీభావంగా కార్యక్రమం




అంకుశం న్యూస్ ధర్మవరం,నవంబర్ 16: అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభల సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండల రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చిగిచెర్ల గ్రామంలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో జరుగుతున్న ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలకు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శేషంపల్లి మారుతి, చిగిచెర్ల గ్రామ రైతు సంఘం నాయకులు శ్రీరాములు, నరసింహారెడ్డి, చంద్రశేఖర్,లక్ష్మిరెడ్డి, ఆనంద్, సాయినాథ్రెడ్డి, ఆదినారాయణ, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ అన్నదానానికి 2,500 కేజీల బియ్యం విరాళంగా అందించిన జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ నవంబర్ 16 శింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి , వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. చెరువు కట్టపై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి తమవంతు సహాయంగా బియ్యం అందించారు. ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం కోసం 2,500 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు ఈ సహాయం అందించడం పట్ల ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తూ మరోసారి సేవాభావాన్ని చాటుకున్న జొన్నలగడ్డ పద్మావతి ని, ఆలూరు సాంబశివారెడ్డి ని పలువురు అభినందించారు.

షేక్ సునీహా నామినేషన్ దాఖలు.



పోరుమామిళ్ల, నవంబర్ 16(అంకుశం పత్రిక): మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున షేక్ సునేహా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వందలాదిగా తరలివచ్చి విశ్వనాధ్ రెడ్డి స్వగృహం నుంచి నామినేషన్ కేంద్రం వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. అనంతరం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం మేము గెలుపు గుర్రాల మీద వున్నామని, ఖచ్చితంగా మేజర్ పంచాయితీ సర్పంచ్ రేసులో విజయం సాధిస్తాం అన్నారు. గెలుపు అనంతరం మునుపెన్నడూలేని విధంగా పోరుమామిళ్ల పంచాయితీని అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు.

పులకుర్తి ఉమ్మడి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆర్. రత్నమ్మ నామినేషన్

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి..



డి హీరేహాళ్ నవంబర్ 16, అంకుశం న్యూస్ –పులకుర్తి: పులకుర్తి వసగుడ్డం ఉమ్మడి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీమతి ఆర్. రత్నమ్మ నామినేషన్ దాఖలు చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆమె తరఫు ప్రతినిధులు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థికి మద్దతుగా నిలిచిన గ్రామ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు రాయప్పగారి చంద్ర కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

సర్పంచ్ అభ్యర్థినిగా పామెల్ల జయమ్మ



రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 16 రాప్తాడు మండల కేంద్రం సర్పంచ్ అభ్యర్థినిగా పామళ్ళ కొండప్ప సతీమణి పామళ్ళ జయమ్మ సోమవారం భారీ జన సందోహం మధ్యన నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. వీరికి మద్దతుగా మాస్లకోసే కేశవ, పంపు ఇంద్రశేఖర్, పంపు ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

సేవా రత్న పురస్కారం అందుకున్న రాయదుర్గం అనూష



రాయదుర్గం నవంబర్ 16 అంకుశం న్యూస్ రాయదుర్గం: పట్టణానికి చెందిన అనూషకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన కేబీఆర్ ఫౌండేషన్ ఆమెకు జాతీయ సేవా రత్న పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఆల్ ఇండియా ఎన్‌జీఓస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాకు చెందిన కేబీఆర్ ఫౌండేషన్ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా రెవెన్యూ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలరాజు, గౌతమ్, డాక్టర్ మునీర్ షరీఫ్ చేతుల మీదుగా అనూష పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలను గుర్తించి పురస్కారంతో గౌరవించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలని కోరారు.

ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు!



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 16 –గ్రంథాలయ ఉద్యమకారుల ను స్మరించుకొనుటలి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ధర్మవరం నియోజకవర్గం 16-11-2025న తాడిమర్రి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులైన శ్రీ అయ్యంకి వెంకటరమనయ్య, డా. శ్రీ ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరూ నాగభూషణం, మొదలగువారి సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయధికారి శ్రీ డి. శీనా నాయక్ గారు మొదటగా గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటలకు పూలమాల వేసి స్మరించుకోవడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి ఈ గ్రంథాలయ ఉద్యమం ఏర్పాటు అయినదని తెలియజేశారు. అలాగే స్వతంత్ర ఉద్యమమం సమగ్రంగా ముందుకు తీసుకుపోవడానికి గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయి అని. గ్రంథాలయాలు పుస్తక భాండాగారాలు అని తెలియజేస్తూ ఈ 59వ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రంలో గ్రంథాలయాధికారి, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమం లో కుంటిమద్ధి గ్రామస్తుల అన్నదానం



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 16 ధర్మవరం సమీప మండల కేంద్రం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన లెక్చరర్ పి. రామాంజనేయులు శ్రీ మతి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు సోమవారం గొట్లూరు అనాథ ఆశ్రమం లో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో పి లింగమయ్య ఆంజనేయులు పావని రజని కీర్తి రాధ అనురాధ వెంకటేశులు వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల షెడ్యూల్

18.11.2026 నుంచి 20.11.2026 వరకు నామినేషన్ల స్వీకరణ..

29.11.2026న పోలింగ్, ఓట్ల లెక్కింపు..

అనంతపురం జిల్లాలో రెండవ విడతలో 9 మండలాల్లో ఎన్నికలు..

గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు – 2026 రెండవ విడత ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిన డిపిఓ నాగరాజునాయుడు..

అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 16 :– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికలు – 2026 రెండవ విడత ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. అనంతపురం జిల్లాలో రెండవ విడతలో 9 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని డిపిఓ తెలిపారు. రెండవ విడత ఎన్నికల షెడ్యూల్ వివరాలు : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమావళి, 2006లోని 6వ నియమం క్రింద రిటర్నింగు అధికారి ఫారము-1 లో ఎన్నికల నోటీసు జారీ చేయవలసిన తేది :లి 18.11.2026 (ఈ తేది నుండి ఉదయము 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు).. సదరు నియమావళిలోని 5వ నియమం క్రింద రిటర్నింగు అధికారి వార్డు వారీగా గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాను ప్రదర్శించుట :లి 18.11.2026.. నామినేషన్ల స్వీకరణకు ఆఖరు తేది :లి 20.11.2026 (సాయంత్రం 5.00 గంటల వరకు).. నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు).. – ఓట్ల లెక్కింపు : మధ్యాహ్నం 2.00 గంటల నుండి.. – ఫలితాల ప్రకటన : ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే.. అనంతపురం జిల్లాలో రెండవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల వివరాలు : – అనంతపురం జిల్లాలో రెండవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం 9 మండలాల్లో జరగనున్నాయి. అందులో గుంతకల్లు రెవెన్యూ డివిజన్ లోని గుత్తి, గుంతకల్, పామిడి, అనంతపురం రెవెన్యూ డివిజన్



లోని సింగనమల, నార్పల, పుట్లూరు, యల్లనూరు, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో డిపిఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.


గ్రామ ప్రశాంతత, అభివృద్ధి కోసం నన్ను గెలిపించండి

ప్రసన్నాయపల్లి సర్పంచ్ అభ్యర్థి భూమిరెడ్డి మహానంది రెడ్డి



?రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 16 ప్రసన్నాయపల్లి గ్రామాన్ని ఫ్యాక్షన్ రహితంగా ఉంచి, అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి భూమిరెడ్డి మహానంది రెడ్డి కోరారు. రాప్తాడులో ప్రసన్నాయపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత 40 ఏళ్లుగా తమ కుటుంబం, పార్టీ అభ్యర్థులే గ్రామ పెద్దల సమన్వయంతో గెలుస్తూ వస్తున్నారని తెలిపారు. ?తనకు కుల, మత భేదాలు లేవని (“ఐ యామ్ సెక్యులర్”), గత ఐదేళ్లలో రోడ్లు, తాగునీరు, సంక్షేమ పథకాలు, ఆలయాల అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. గత రెండున్నర ఏళ్లుగా గ్రామంలో అసాంఘిక శక్తులు పేదలపై దాడులు, అసైన్డ్ భూకబ్జాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ, ప్రజలు ఓటుతో ఆ అరాచక శక్తులను ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల రోజున దాడులు జరిగే ప్రమాదం ఉన్నందున, సీనియర్ పోలీసు అధికారుల (సీఐ) పర్యవేక్షణలో పటిష్ట భద్రత నడుమ ఎన్నికలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



?రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 16 ?ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించిన ఎన్నికల క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేసినట్లు రాప్తాడు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. వెంకట నారాయణ తెలిపారు. ?సోమవారం మధ్యాహ్నం రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీ పరీక్షలలో విజేతలైన 10 మందికి ఆయన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు (ఈడీటీ) సువర్ణ, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంధాలయ ఉద్యమకారులు అయ్యంకి,గాడిచర్ల పాతూరి.ఎస్. ఆర్.రంగనాథన్ సేవలు చిరస్మరణీయం



ఉరవకొండ గ్రంధాలయ అధికారి ప్రతాపరెడ్డి అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 16 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పౌర గ్రంథాలయ శాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ, అనంతపురం ఆధ్వర్యంలో ఉరవకొండ గ్రంథాలయంలో మూడవరోజు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలతో సత్కరించి గ్రంధాలయ ఉద్యమానికి వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.అలాగే విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. వారు చేసిన సేవలను గ్రంధాలయాలు కొరకు వారు చేసిన త్యాగాలను మొదలగు వాటిని వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

న్యూమోనియా నివారణకు కృషి చేద్దాం

న్యూమోనియా లేని బాల్యం మెరుగైనది “



అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 16 : నిమోనియా నివారణకు కృషి చేద్దామని నిమోనియా లేని బాల్యం మెరుగైనదని వైద్యాధికారి వెంకటేష్ నాయక్ పేర్కొన్నారు.ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో “సోసియల్ ఆర్నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రలైస్ న్యూమోనియా సక్సెస్ఫుల్లి అనే వారోత్సవంలో బాగాంగా న్యూమోనియా వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎం డి షఫీ,సిహెచ్ఓ నాగరంగయ్య మాట్లాడుతూ ముక్యంగా రెండేళ్ల లోపు పిల్లలు ఈ జబ్బు బారిన పడే అవకాశం ఉందని, ఉపిరి తీత్తులకు నెమ్ముచేరి పిల్లలు ఇబ్బంది పడుతారని అన్నారు. అధికజ్వరం, దగ్గు, అలసట, శ్వాస వేగంగా ఉండటం, ఛాతి లోనికి లాగడం చర్మం నీలి రంగులోనికి మారటం లాంటి లక్షణాలు ఉంటే పిల్లలకు వెంటనే వైద్యులకు చూపించాలని అన్నారు పిల్లలకు తల్లిపాలు మరియు పోషకహారం ఇస్తూనే ఉండాలని పొగాకు కాలుష్యం నకు గురికాకుండ జాగ్రత్త పడాలని వెచ్చగా ఉంచాలని అన్నారు న్యూమోనియా లేని బాల్యం మంచిదని అన్నారు ఈ కార్యక్రమం హెల్త్ సూపర్వాజర్లు శేఖర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

బొమ్మేపర్తి సర్పంచ్ అభ్యర్థినిగా చిట్టిబాల నారాయణమ్మ నామినేషన్



?రాప్తాడు, అంకుశం న్యూస్, నవంబరు 16 మండలంలోని బొమ్మేపర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థినిగా టీడీపీ బలపరిచిన చిట్టిబాల నారాయణమ్మ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు, నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండో రోజు ఆమె తన నామపత్రాలను సమర్పించామన్నారు. ?ముందుగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. పార్టీ సీనియర్ నాయకులు గొట్లూరు విశ్వనాథ్ రెడ్డితో కలిసి వెళ్లిన చిట్టిబాల నారాయణమ్మ, రిటర్నింగ్ అధికారి కె. కృష్ణకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి అభ్యర్థిని తనయుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశీస్సులతో పోటీ చేస్తున్న మా అమ్మకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి నరసప్ప, చింతమేకల నరసింహుడు, ఎర్రినగప్ప, మల్లకలవ చెన్నారెడ్డి, అక్కులరెడ్డి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థినిగా జూటూరు భాగ్యమ్మ

రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 16 రాప్తాడు మండల కేంద్రం సర్పంచ్ అభ్యర్థినిగా వైసీపీ మాజీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్ సతీమణి జూటూరు భాగ్యమ్మ సోమవారం భారీ జన సందోహం మధ్యన నామినేషన్ కార్యక్రమానికి వార్డు మెంబర్లతో కలిసి తరలివెళ్లారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. వీరికి మద్దతుగా మాజీ వైస్ ఎంపీపీ రామాంజనేయులు కాంట్రాక్టర్ చంద్ర, మన్నల రవికుమార్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటిన ధర్మవరం విద్యార్థులు

జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 16 ధర్మవరం జీ.వి.ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కళా జ్యోతి సర్కిల్ ధర్మవరం జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందనలు తెలియజేస్తున్న ఎ. సుమనం మేడం పి.డి స్వరూప మేడం కోచ్. ఇనాయత్ భాషా ఈనెల 13 14 15 తేదీలలో నిర్వహించినటువంటి జూడో రాష్ట్రస్థాయి పోటీలు విజయవాడ గన్నవరం లో మల్లికార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నిర్వహించినటువంటి జూడో రాష్ట్రస్థాయి పోటీలు ఈ పోటీలలో ధర్మవరం జీవి ఈ జెడ్పి జిహెచ్ఎస్ బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో మెడల్స్ సాధించిన క్రీడాకారులు డిసెంబర్ 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు లక్నోలో జరగబోయే జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక అవడం జరిగింది. ఈ.పోటీలలో 9వ తరగతి చదువుతున్నటువంటి వి.సింధు మైనస్ 36 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ అలానే 9వ తరగతి చదువుతున్నటువంటి మైనస్ 48 కేజీ విభాగంలో ఎస్. దమరేశ్వరి గోల్డ్ మెడల్ అలానే 9వ తరగతి చదువుతున్నటువంటి బి. ప్రణవి సిల్వర్ మెడల్ అలానే ఏపీ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఎస్ చైత్ర మైనస్ 57 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలానే ఎనిమిదవ తరగతి చదువుతున్న చీ. సిద్ధార్థ బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది.మెడల్స్ సాధించిన క్రీడాకారులను అభినందనలు తెలియజేస్తున్న జీవి జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎ. సుమనా మేడం అలానే ఉపాధ్యాయ బృందం పి.డి స్వరూప మేడం జూడో కోచ్. ఎస్. ఇనాయత్ భాషా చేతుల మీదగా క్రీడల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందనలు తెలియజేస్తూ అలానే చదువుతోపాటు క్రీడల్లో ఉండడం వలన పిల్లలకు స్పోర్ట్స్ కోటా కింద 3% రిజర్వేషన్ కలుగుతుంది అలానే స్పోర్ట్స్ కోటా కింద జాబ్స్ కూడా సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని పిల్లలకు తెలియజేశారు అదేవిధంగా ప్రస్తుతం క్రీడల్లో



ఉండడం వలన పిల్లలు ధైర్యం ఆత్మరక్షణ తో పాటు ఆరోగ్యంగా ఉంటారని పిల్లలకు విన్నవిస్తూ ప్రతి ఒక్కరూ జూడో కరాటే మిగతా క్రీడారంగంలో కూడా ఉండడం వలన ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల్లో నేర్చుకోవాలని ఆకాంక్షించారు అని జూడో కోచ్ ఇనాయత్ భాషా తో పాటు కోచ్ కె. అర్చన తెలియజేశారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద రెండవ రోజు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ...

అడిషనల్ ఎస్పీ అంకిత సురానా ఐపీఎస్ గారు...

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 16 గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాల్లో రెండవ రోజు కొనసాగుతున్న నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసు భద్రతా ఏర్పాట్లను సోమవారం అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురానా ఐపీఎస్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, శాంతిభద్రతలకు



విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరిగే అన్ని ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలను డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు



ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ తరపున అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అడిషనల్ ఎస్పీ గారు వెంట, డీఎస్పీ రవిబాబు, సీఐలు ప్రభాకర్ రామసుబ్బయ్య, ఉన్నారు.

చెరువులు, కుంటలు, కాలువలకు మరమ్మతులు చేయండి



అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 16 జిల్లాలో నీటి ఎద్దడి తలెత్తకుండా, భూగర్భ జలమట్టాలను నిరంతరం పెంచడమే లక్ష్యంగా నీటి పారుదల శాఖ మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారు ఈ కార్యక్రమాన్ని ఒక నిరంతర ప్రక్రియగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఇరిగేషన్ మరియు డ్వామా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ శాఖ అధికారులు, డ్వామా అధికారులతో పాటు చెరువులు, కాలువలు, మరియు కుంటలతో జిల్లా కలెక్టర్ చేసే పనులు అమలు మరియు ప్రగతిపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల ప్రణాళిక అనేది క్షేత్ర స్థాయిలో రెండు రోజులలో పూర్తి కావాలి అలాగే ఈ ప్రక్రియ మొత్తము జిల్లా కలెక్టర్ అనుమతులతో సహా 48 గంటలలో పనుల యట్నక్క ఆమోదం పొందాలని స్పష్టం చేసారు. వీటిలో ఎవరూ ఆలస్యం చేసినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఎల్నినో పరిస్థితులు ఉన్నందున,రాబోయే వర్షాలను అన్ని చెరువులు,కాలువలు,కుంటలలో ఓఅండ్ (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) కింద అవసరమైన రిపేర్లన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి. వర్షపు నీరు వృథా కాకుండా ప్రతి బొట్టు చెరువులు, కుంటల్లోకి చేరి భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి. డ్వామా అధికారులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పిస్తూ,జలధార – జలహారతి 2.0 కింద కేటాయించిన జల సంరక్షణ పనులన్నింటినీ శరవేగంగా పూర్తి చేయాలి. పూడికతీత, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, ఇంకుడు గుంతలు, చెరువుల పునరుద్ధరణ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమీక్షలో పాల్గొన్న ప్రతి అధికారినీ "వాటర్ ప్రొవైడింగ్ అధికారి"గా కలెక్టర్ అభివర్ణించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి మరియు సాగునీటి ఎద్దడి రాకూడదని, నీటి అవసరం ఎక్కడ ఉన్నా గుర్తించి అక్కడ భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ, డిడబ్ల్యుఎంఏ పిడి విజయ ప్రసాద్, ఇరిగేషన్ ఇఇ,డ్వామా శాఖల ఉన్నతాధికారులు, జులు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్‌లి


అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్, 16: గ్రామ పంచాయతీ (సర్పంచ్) ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ గారు ఈరోజు రామగిరి మండలంలోని కుంటిమద్ది మరియు రామగిరి నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ పత్రాల స్వీకరణ కౌంటర్లు, అభ్యర్థుల కోసం కల్పించిన మౌలిక సదుపాయాలు మరియు భద్రతా ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లు మరియు ఇతర ధృవపత్రాలను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పరిశీలించి స్వీకరించాలని స్పష్టం చేశారు.నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా నామినేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ తనిఖీలో స్థానిక



ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి,డిపిఓ వెంకటరత్నం, తహసీల్దార్, ఎంపీడీఓ, రిటర్నింగ్ అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

దుబాయ్‌లో అనంతపురం మేయర్ రమేష్ గౌడ్‌కు ఘన సన్మానం....

అంకుశం న్యూస్, అనంతపురం, నవంబర్ :16 అనంతపురం నగర మేయర్‌గా గెలుపొందిన రమేష్ గౌడ్ దుబాయ్‌కు విచ్చేసిన సందర్భంగా యూఏఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, ఆత్మీయ సమ్మేళనం మరియు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యూఏఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తి ప్రసన్న సోమిరెడ్డి, శ్రామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం మరియు సన్మాన కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తి ప్రసన్న సోమిరెడ్డి, శ్రీ రామ్, బీరం సుదాకర్ రెడ్డి,రెడ్డయ్య రెడ్డి, శ్యామ్ రెడ్డి, జిలాన్ బాషా, తరపట్ల మోహన్, జహీర్, కోటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, సోమశేఖర్, వేంద్ర శ్రీనివాస్,విజయ భాస్కర్, ఫహీం, హనుమంతు రెడ్డి, అబ్దుల్లా, వేంకట రమణా రెడ్డి, మనోహర్, నరేష్ చౌదరి, అక్రమ్, చక్రి, సుధాకర్ రెడ్డి, ఖలీల్ మరియు శ్రాజా రెడ్డి, సురేష్ , తారక్, భరత్,గణపతి రాజు, పృథ్వీ ,తదితరులు పాల్గొన్నారు.దుబాయ్‌లో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతను, పరస్పర స్నేహభావాన్ని మరింత బలోపేతం



చేసింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కి నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్ రాజకీయ ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

కునుతూరు పంచాయతీ వైసీపీ అభ్యర్థిగా పి.అనిత



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 16 ధర్మవరం మండలంలోని కునుతూరు గ్రామ పంచాయతీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పి.అనిత పోటీ చేస్తున్నారు. కునుతూరు గ్రామానికి చెందిన ఆమెను వైసీపీ అధిష్ఠానం పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండవ రోజు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కునుతూరు పంచాయతీ స్థానానికి పి. అనిత వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు.

రుద్రంపేట టీడీపీ నాయకులతో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 16 అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గంలోస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులతో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల కార్యాచరణ, అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్థానిక నాయకుల అభిప్రాయాలు, సూచనలను తెలుసుకుంటూ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

సర్పంచ్ అభ్యర్థినిగా చిదగొండ రత్నమ్మ నామినేషన్



రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 16 స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పంచాయతీ ఎన్నికలలో రాప్తాడు సర్పంచ్ అభ్యర్థినిగా పోటీ చేసేందుకు మూలింటి బీరన్న సతీమణి చిదగొండ రత్నమ్మ సోమవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్, బస్టాండ్, పోలీస్ స్టేషన్ మీదుగా నామినేషన్ కేంద్రం సమీపం వరకు జన సందోహం మధ్య నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు. అనంతరం అభ్యర్థినితో కలిసి వార్డు మెంబర్లు నామినేషన్లు వేశారు. కురుబ సాధికారత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ, పంపు దుబ్బ నారాయణ తదితరులు పెద్దఎత్తున మద్దతుగా పాల్గొన్నారు. భాస్కర్, ఫహీం, హనుమంతు రెడ్డి, అబ్దుల్లా, వేంకట రమణా రెడ్డి, మనోహర్, నరేష్ చౌదరి, అక్రమ్, చక్రి, సుధాకర్ రెడ్డి, ఖలీల్ మరియు శ్రాజా రెడ్డి, సురేష్ , తారక్, భరత్,గణపతి రాజు, పృథ్వీ ,తదితరులు పాల్గొన్నారు.దుబాయ్‌లో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఐక్యతను, పరస్పర స్నేహభావాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కి నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్ రాజకీయ ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ధర్మవరం కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గ్రంధాలయ వారోత్సవాలు!

అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 16 ధర్మవరం పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎన్ సుందరేశ్వర్ రావు గారి అధ్యక్షతన యాభై తొమ్మిదవ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక



పఠనం ద్వారా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాలను మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. గ్రంథాలయాలు విద్యార్థుల విద్యాభివృద్ధికి, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కళాశాల గ్రంథాలయ అధికారి ణతీ. ఖ మీఘ్ప్రవఅంతీఘ ఘశీ మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాలకు నిలయాలు మాత్రమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడే విజ్ఞాన కేంద్రాలని వివరించారు. ఈ పుస్తకాలు ఈ జర్నల్స్ డిజిటల్ వనరులు మరియు ఆన్లైన్ సమాచార సేవల ద్వారా విద్యార్థులకు విస్తృతమైన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చని తెలపడైంనది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులైన ఆదినారాయణ, డాక్టర్ శివశంకర్ , డాక్టర్ పర్వీన్ మరియు పావని గార్లు పాల్గొని జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు